

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

సోమవారం 4 నవంబర్ 2024 3 పేజీలు




# ఫేక్ కాల్స్‌తో తస్మాత్ జాగ్రత్త



2లో

సూర్య, నిజామాబాద్



""హలో.... మేము సిబిఐ నుండి మాట్లాడుతున్నాం... మీ పాప, వాళ్ల ప్రిన్సిపాల్ తో కలిసి డ్రగ్స్ కేసులో అరెస్ట్ అయింది. మీరు వెంటనే ఫలానా చోటికి రావాలని.... ఒకరికి ఫోన్....

""హలో... మేము స్పెషల్ ఆఫీసర్లం.. మీ అమ్మాయి హన్మకొండలోని కాలేజీలో ఇంటర్ చదువుతుంది కదా ఆమె మా అదుపులో ఉంది... ప్లీజ్ డాడీ నన్ను కాపాడు అంటూ ఆడపిల్ల ఏడుపు వినిపిస్తుంది..... మరో ఇద్దరు ప్రముఖులకు వాట్సప్ కాల్స్‌లో న్యూడ్ కాల్స్.... చెప్పుకుంటే తమ పరువే పోతుందని....




## కామారెడ్డి బస్టాండ్ లో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు

### - పట్టించుకోని డిఎం

సూర్య, కామారెడ్డి




కామారెడ్డి ఆర్టీసీ బస్టాండ్ లో డిపో సిబ్బంది బస్సులను సరి అయిన టైం కు ప్రయాణికులకు అనుకూలంగా బస్సులు ఏర్పాటు చేయక తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. బస్సులను సైతం సమకూర్చలేకపోయారు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. మహిళలు పిల్లలు తేడా లేకుండా అందరూ స్టాండింగ్ నిలబడి కామారెడ్డి నుండి ప్రయాణించడానికి తప్పలేదు ఈ పరిస్థితి పై ఆర్ టి సి డిపో అధికారులు సైతం సరైన సమాధానం ఇవ్వలేకపోతున్నారు. బస్సులను ఎక్కువ సంఖ్యలో కామారెడ్డి నుంచి హైదరాబాద్ వేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## మట్టిలో మాణిక్యం, ఈ దళిత బిడ్డ

### - పట్టుదలతో చదివాడు పంతులయ్యాడు

### - పేదరికం చదువుకు అడ్డురాదని నిరూపించాడు సంజీవ్

సూర్య,లింగంపేట్



పట్టుదలతో చదివాడు పంతులయ్యాడు పేదరికం చదువుకు అడ్డురాదని నిరూపించారు. మట్టిలో మాణిక్యం ఈ దళిత బిడ్డ, పేద కుటుంబానికి చెందిన కొండ సంజీవ్ కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలంలోని నల్లమడుగు గ్రామానికి చెందిన కొండ సంజీవ్ 2024 సంవత్సరంలో ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీలో స్కూల్ అసిస్టెంట్ స్పెషల్ టీచర్ గా ఎంపికయ్యి జిల్లా విద్యాశాఖ అధికారి రాజు చేతుల మీదుగా శనివారం ఉద్యోగ నియా మక పత్రం అందుకున్నారు. బీబీపేట్ మండలం లోని తిమ్మయ్య గారి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహి స్తున్నారు. కొండ సంజీవ్ చిన్నప్పటి నుంచి ఎన్నో కష్ట నష్టాలు ఎదుర్కొని చదువుపై ఆసక్తితో పేదరికం అడ్డు పడిన చదువులో వెనుకడుగు వేయకుండా చదివేవాడు.

2లో

# మట్టిలో మాణిక్యం,ఈ దళిత బిడ్డ

**సూర్య,లింగంపేట్**

కామారెడ్డిలో ఇంటర్మీడియట్ ఫెయిల్ కావడంతో ఒక సంవత్సరం పాటు కూలీ పని చేస్తున్న క్రమంలో తల్లి కొండ లక్ష్మి మరణించన ధైర్యం కోల్పోకుండా ఎల్లారెడ్డి హాస్పిటల్ ల్యాబ్ లో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు సాయంత్రం నుండి రాత్రి వరకు పనిచేసుకుంటూ ఎల్లారెడ్డిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తిచేసి,కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ లో చదువుకుంటూ కామారెడ్డిలో ఓ పౌల్ట్రీ ఆఫీస్ లో ఆఫిస్ బాయ్ గా పనిచేసి డిగ్రీ పూర్తి చేసారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు బి.ఎడ్ ఎంట్రన్స్ రాసి మంచి మార్కులు సాధించారు. ఆర్థికంగా లేకపోవడంతో చదువును కొనసాగించకుండా కొన్ని రోజు పశువుల కాంపౌండర్‌గా చెద్మల్, నేరెల్ ఏరియాలో పనిచేసారు. కొన్ని రోజుల తర్వాత బాన్సువాడ శశాంక డిగ్రీ పీజీ కాలేజీలో ఎమ్మెస్ డబ్ల్యూ మాస్టర్ సోషల్ వర్కర్ గా పూర్తి చేసారు. 2012 సంవత్సరంలో సిఆర్పి ఉద్యోగంలో లింగంపేట్



మండలంలో నల్లమ డుగు కాంప్లెక్స్ లో కాంప్లెక్స్ చేరారు. సీఆర్పీగా విధులు నిర్వహిస్తూనే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్పెషల్ నోటిఫి కేషన్ రావడంతో అప్లై చేసుకుని మంచి ర్యాంకు సాధించారు.లింగంపేట్ మండలంలోని నల్లమ డుగు కాంప్లెక్స్ లో 12 సంవత్సరాలుగా విధి నిర్వహణలో బడి మానిన పిల్లని బడిలో చేర్పించి పలువురి మన్ననలు పొందారు.కాంప్లెక్స్ సిఆర్పి గా విధులు నిర్వహిస్తూనే 2024 డీఎస్సీకి కోచింగ్ కి వెళ్లే పరిస్థితి లేక పోవడంతో సిఆర్పి ఉద్యోగానికి నెలరోజుల పాటు సెలవు పెట్టి కామారెడ్డిలోని లైబ్రరీకి వెళ్లి ఉదయం 4 గంటల నుండి రాత్రి 11 గంటల కొరకు నిరంతరం చదివి స్కూల్ అసిస్టెంట్ స్పెషల్ టీచరుగా ఎంపికయ్యారు.2024 లో నిర్వహించే స్పెషల్ డిఎస్సిలో 57.63 మార్కులు సాధించి ఎస్సీ కేటగిరిలో జిల్లాలో మొదటి రాక సాధించారు. కొంతమంది కోర్టుకు వెళ్ళగా 15 రోజులు ఆలస్యం కావడంతో కోర్టు తీర్పు వీరికి అనుకూలంగా రావడంవలన డివో రాజు కొండ సంజీవ్ కు జాయినింగ్ ఆర్డర్ ఇచ్చారు.సంజీవ్ ను మండలంలోని పలువురు అభినందించారు.

## నిశ్చితార్థ శుభకార్యంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని తిప్పాపూర్ మాజీ సింగిల్ విండో సొసైటీ చైర్మన్ వంగేటి చిన్న నర్సారెడ్డి కుమారుని నిశ్చితార్థం మండలంలోని రామేశ్వర్ పల్లి పాల కేంద్ర అధ్యక్షుడు తక్కల్ల రవీందర్ రెడ్డి కుమార్తెతో రామేశ్వర్ పల్లి రెడ్డి కళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహించారు. ఈ శుభకార్యానికి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే వెంటా రామేశ్వర్ పల్లి సొసైటీ చైర్మన్ భూమిరెడ్డి, అంతంపల్లి సొసైటీ చైర్మన్ వలకొండ వెంకటరెడ్డి, రాజంపేట సొసైటీ చైర్మన్ నల్లవెల్లి అశోక్, తిప్పాపూర్ సొసైటీ చైర్మన్ ఏనుగు వెంకట్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అత్తిలి శ్రీనివాస్, రామేశ్వర్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ నాగర్తి పోతిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు అందే మహేందర్ రెడ్డి, బోండ్ల రామచంద్రం, పైథారి స్వామి, జిల్లాల రవీందర్ రెడ్డి పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పార్టీ నాయకులు స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి సారించాలి

**సూర్య- బిక్కనూర్**



భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం సాధించే విధంగా ప్రణాళికలు రచించి దృష్టి సారించాలని, ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణా రెడ్డి చెప్పారు. ఆదివారం మండలంలోని బస్వాపూర్ గ్రామంలో సౌజన్య కళ్యాణమండపంలో నిర్వహించిన మండల స్థాయి పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వార్డు మెంబర్ నుండి జిల్లా పరిషత్ చైర్మన్ వరకు భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు గెలుపొందేలా కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిగారి రమేష్ రెడ్డి, సీనియర్ నాయకుడు కుంట లింగారెడ్డి, నరేందర్ రెడ్డి, మండలంలోని అన్ని మోర్చాల అధ్యక్షులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భారతీయ జనతా సభ్యత్వ నమోదు

**సూర్య, ఎడపల్లి**



ఆదివారం ఎడపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా శివ చైతన్య అధ్యక్షతన సభ్యత్వ నమోదు వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సభ్యత్వం నమోదు కోఆర్డినేటర్ ఇందల్వాయి కిషన్, విశ్వకర్మ రాష్ట్ర కో కన్వీనర్ లింబాద్రి, బోధన్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్,బిజెపి సీనియర్ నాయకులు కందగట్ల రామచందర్ (అన్న సెట్ )బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెపూల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గెంటి శ్రీనివాస్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు చిలక ప్రవీణ్, బీజేవైఎం మండల ప్రజలు తోట వెంకటేష్, శక్తి కేంద్ర ఇన్చార్జిలు,బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహాన్నదాన కార్యక్రమం ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**సూర్య, నిజామాబాద్**



నగరంలోని అయ్యప్ప ఆలయంలో మా అన్నదాన కార్యక్రమాన్ని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ గుప్తా ప్రారంభించారు. ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ట్రస్ట్ బాధ్యులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇందూర్ అయ్యప్ప ఆలయాన్ని దర్శించుకుంటే శబరిఆలయాన్ని దర్శించుకున్న అనుభూతి భక్తులకు కల్గుతుందన్నారు. మహాన్నదాన కార్యక్రమం 80 రోజులపాటు అయ్యప్ప స్వాములకు నిర్వహించడం జరుగుతుందని ఆయన వెళ్ళడించారు. మొదట అయ్యప్ప స్వామికి ప్రతేక పూజలు నిర్వహించి, అయ్యప్ప స్వాములకు బిక్ష వడ్డించడం జరిగింది. అయ్యప్ప మాల అంటేనే నిగ్రహానికి నిదర్శనమని పేర్కొన్నారు. కామ, క్రోధ, మదమత్సర్యాలను పంచేంద్రియాలను అదుపులో పెట్టుకోవడం అన్నారు. ఇందూర్ నగరంలో ఉన్న అయ్యప్ప ఆలయాన్ని దర్శించుకుంటే శబరిలో ఉన్న అయ్యప్ప ఆలయాన్ని దర్శించుకున్న అనుభూతిని భక్తులు పొందుతారని అన్నారు. ఇందూర్ లో 30ఏళ్ల నుండి అయ్యప్ప మాల దరిస్తున్న గుండమయ్య లాంటి గురు స్వాములు ఉన్నారని, ఇందూర్ ఆలయ నిర్మాణానికి వారు ఎంతో కృషి చేసారన్నారు.జనవరి 20 వరకు మహాన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న ఇందూర్ అయ్యప్ప సేవ సమితి ట్రస్ట్ ను ఎమ్మెల్యే అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ భక్తవత్సలం, ట్రస్ట్ సభ్యులు సురేష్, ఆగమయ్య, జగన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం వాగ్దానాలు నెరవేర్చడంలో విఫలం

**- ఎంపి**

**సూర్య, నిజామాబాద్**



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఎంపీ అరవింద్ ఆరోపించారు. మాట తప్పిన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తారని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం బిజెపి జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఆర్ గ్యారంటీలో ప్రజలకు అవసరమైన హామీలను ఏ ఒక్కటి అమలు చేయలేదని, గత ప్రభుత్వ మాదిరిగానే రేవంత్ ప్రభుత్వం కూడా పాలన కొనసాగిస్తుందని విమర్శించారు. కెసిఆర్ పరిపాలన సిఎం రేవంత్ రెడ్డి చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. నిజామాబాదు జిల్లాలో 4వందల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఎంపీ అరవింద్ విమర్శించారు. మోసం చేయడంలో ఘనత వహించిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. అధికారంలోకి రాగానే రైతుల రెండు లక్షల రుణమాఫీ, ధాన్యానికి రు. 500బోనస్ ఇస్తామని చెప్పి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్యాణలక్ష్మి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని మోసం చేశారన్నారని విమర్శించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ ను పేరు లేకుండా చేస్తారని జోస్యం చెప్పారు. విలేకరుల సమావేశంలో అర్బన్ ఎంఎల్ఏ దన్పాల్ సూర్యనారాయణ, జిల్లా అధ్యక్షులు దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫేక్ కాల్స్ తో తస్మాత్ జాగ్రత్త

**సూర్య, నిజామాబాద్**



పట్టణంలో ఓ ఇద్దరు తల్లిదండ్రులకు వచ్చిన ఫోన్ కాల్స్.... దాంతో వారు ఆందోళన చెంది.... ఏం జరిగిందో అని.... తమ కూతురు కు ఏమైందో అని, తమ కూతురు పేరు తమ పేరు వారికి ఎలా..!? తెలిసిందని ఆందోళన చెందుతూ... ఏడుస్తూ... పోలీస్ స్టేషన్‌కు వచ్చి పోలీసులకు మొరపెట్టుకున్నారు.... తీరా పోలీస్ స్టేషన్‌కు వచ్చి తర్వాత... సీఐ, ఎస్ఐ వారి మాటలు విని వారి ఆదుర్దా తగ్గిన తర్వాత... వారి పిల్లలు ఎక్కడ ఉన్నారు. ఆ కాలేజీకి ఫోన్ చేసి ఆ కాలేజీ ప్రిన్సిపాల్, పిల్లలతో మాట్లాడించిన తర్వాత ఆ తల్లిదండ్రులు స్వాంతన చెందారు... హమ్మయ్య తమ కూతురుకు ఏమీ కాలేదని ఊపిరి పీల్చుకున్నారు... ఫేక్ కాల్స్ రావడం ఇటీవల కాలంలో సాధారణమైనప్పటికీ కొంతమందికి వారి పేర్లు..... వారి పిల్లల పేర్లు.... వారు చదువుకునే కాలేజీ పేర్లు కూడా చెప్పి ఫోన్లు వస్తుండడంతో ఆందోళన చెందుతున్నారు. వారి నెంబర్ చూస్తే అది మన దేశం నుండి వచ్చినట్లు కనపడదు... వారు హిందీ... లేక ఇంగ్లీషులోనే మాట్లాడుతారు.... ఫేక్ కాల్స్ పై పోలీసులు ఎంత ప్రచారం చేస్తున్నప్పటికీ ఇంకా అది పూర్తిగా కిందిస్థాయి ప్రజల వరకు వెళ్లలేదు.... దీంతో ఏదో ఒక ఫోన్ రావడం వారు చెప్పిన విషయాలతో .... వీరు ఆందోళన చెందడం... కొందరేమో డబ్బులు పోగొట్టుకోవడం జరుగుతుంది.

## అంబేద్కర్ ఆశయాలను నిజం చేద్దాం

**- ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ**

**సూర్య, కామారెడ్డి**



అంబేద్కర్ ఆశయాలను మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం కామారెడ్డిలో మందకృష్ణ మాట్లాడుతూ మాలలు ఎవరు చెప్పే వింటారు. రాష్ట్రపతి చెప్పిన ప్రధానమంత్రి చెప్పిన ఆఖరికి సుప్రీంకోర్టు చెప్పిన వినలేరు 59 కులాల ఆస్తి ఒకరే ఒకరికి కావాలంటే అది న్యాయమా సమానత్వం 59 కులాలకు వాటా అందించాలని ఆనాటి అంబేద్కర్ కళా ఆ కాలంలో నిజం చేయాలని మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. త్వరలో ఏ నిర్ణయం తీసుకున్న ఆ నిర్ణయం కట్టుబడి ఉండాలని మాదిగలకు పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి తక్షణమే అమలు చేయకపోతే పెద్ద ఎత్తున దిగ్బంధాలు ఉద్యమాలు ఉంటాయని మందకృష్ణ మాదిగఅన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కామారెడ్డి ఇంచార్జ్ మైలారబ్బాలు ఎమ్మార్పీఎస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి బట్ట వెంకట రాములు సత్తిగాడు లక్ష్మి సామెల్ నిజాంబాద్ జిల్లా అధ్యక్షులు ప్రమోద్ పోశెట్టి పురుషోత్తం బాలరాజు పద్మారావు లావణ్య బట్ట రమేష్ కొంగల భూమేష్ రాజ నరసయ్య యాదయ్య టీచర్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులు ఆర్థికంగా బలోపేతం కావాలి

**- ఎమ్మెల్యే మదన్ మోహన్ రావ్**

**సూర్య,లింగంపేట్**



కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్యకా రులకు పెద్దపీట వేస్తుందని మత్స్యకారులు ఆర్థికంగా బలోపేతం కావాలని ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన మోహన్ రావ్ అన్నారు. ఆయన ఆదివారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో లింగంపేట్ మండలంలోని మెంగారం గ్రామానికి చెందిన 37 మంది మత్స్యకారులకు మచ్చ పారిశ్రామిక సహకార సంఘ ధూపత్రాలాను, గుర్తింపు కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని పేర్కొన్నారు. నూతనంగా ఏర్పడిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కు తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.అనంతరం మత్స్యకారులు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావ్ కు శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి, వివిధ గ్రామాల మత్సకారులు, సంఘా నాయకులు పాల్గొన్నారు.

## వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

**- తహసిల్దార్ నరేందర్**

**సూర్య,లింగంపేట్**

రైతులు వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని లింగంపేట్ తహసిల్దార్ నరేందర్ రైతులకు సూచించారు. ఆయన శనివారం లింగంపేట్ మండలంలోని పరుమళ్ళ,శెట్పల్లి సంగారెడ్డి గ్రామాల్లో సందర్శించి కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించవద్దని ప్రభుత్వం వరి ధాన్యానికి మంచి గిట్టుబాటు ధర అందిస్తుందని పేర్కొన్నారు.

# ప్రతి బీజేపీ కార్యకర్త క్షేత్ర స్థాయిలో పని చేయాలి

- సంస్థాగతంగా బలంగా ఉంటేనే రాబోయే స్థానిక ఎన్నికల్లో గెలవగలం
- బూత్ అధ్యక్షుడి నుండి జిల్లా స్థాయి నాయకుల వరకు అందరూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలి
-నియోజకవర్గంలో వార్డు సభ్యుడి నుండి జడ్పీ చైర్మెన్ వరకు అన్ని బీజేపీ నాయకులే గెలవాలి
- కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో కామారెడ్డి, రాజంపేట మండలాల కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ., బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఇంకా వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని, సంస్థాగతంగా బలంగా ఉంటేనే రాబోయే స్థానిక ఎన్నికల్లో గెలవగలం అని అన్నారు. ప్రతి బీజేపీ నాయకుడు బూత్ అద్యక్షుడి నుండి జిల్లా స్థాయి నాయకుల వరకు



అందరూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలనీ అన్నారు. నియోజకవర్గంలో వార్డు సభ్యుడి సర్పంచ్, ఉపసర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, జడ్పీ చైర్మెన్ వరకు అన్ని బీజేపీ నాయకులే గెలవాలనీ అందుకు ఇప్పటి నుండి ప్రతి బీజేపీ కార్యకర్త క్షేత్ర స్థాయిలో పని చేయాలనీ అన్నారు. కార్యక్రమం అనంతరం కామారెడ్డి, రాజంపేట మండలాలకు చెందిన 22 మంది నాయకులకు బీజేపీ క్రియాశీల సభ్యత్వం ఎమ్మెల్యే అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి,మండలాల అధ్యక్షులు శ్రీనివాస్, శ్రీధర్ మహిళా నాయకురాలు సంధ్య, నాయకులు ఆనందరావు, గంగరెడ్డి, నరేష్ రెడ్డి, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే

## - వసతుల కల్పనపై సిబ్బందిపై ఆగ్రహం

**సూర్య- బిక్కనూర్**

ఆదివారం పూట సెలవు దినం కావడంతో అధికారులు ఎవరు వస్తారులే అని అనుకునే అధికారులకు, వచ్చినా గతంలో లాగా ముందస్తు సమాచారం ఉంటుందని భావించిన సిబ్బందికి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి జలక్ ఇచ్చారు. ఎలాంటి హంగు ఆర్భాటం లేకుండా కనీసం పార్టీ నాయకులకు కూడా సమాచారం అందకుండా బిక్కనూర్ మండలంలోని వసతి గృహాలను ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ చేశారు. మొదటగా మండలంలోని బి టి ఎస్ చౌరస్తా వద్ద ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే వసతి గృహాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వచ్చిన సమయంలో హాస్టల్ వార్డెన్ అందుబాటులో



లేకపోవడంతో సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థినీలను వసతి గృహంలో అందిస్తున్న భోజనాన్ని అడిగి తెలుసుకున్నారు.మెను ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మండలంలోని సిద్ధిరామేశ్వర్ నగర్ గ్రామ శివారులో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ భోజనశాలను పరిశీలించి శుభ్రతను పాటించాలని, విద్యార్థులకు ఎప్పటికప్పుడు ఆహారాన్ని అందించాలన్నారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాల విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి సూచించారు. ఆదివారం కావడంతో పాఠశాలకు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో వారితో ఎమ్మెల్యే వసతి గృహ వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# పేకాట తెచ్చిన కొట్లాట

-పేకాట ఆ డడానికి డబ్బులు అడిగిన తనయుడు
- నిరాకరించిన తండ్రి
- అదే కోపంతో తండ్రిని హత్య చేసిన తనయుడు
- కామారెడ్డి జిల్లాలో కలకలం

**సూర్య, కామారెడ్డి**

కనీపెంచి పెద్ద చేసి కట్టే కాలేవరకు తమకు అండగా నిలుస్తాడని ఆశించిన తల్లిదండ్రులకు కొడుకులే యమ పా షలుగా మారుతున్నారు. పేకాట ఆడేందుకు డబ్బులు ఇవ్వ నీ  పాపానికి ఓ తండ్రిని హత్య చేసిన తనయుని ఉదంతం కామారెడ్డి జిల్లాలో వెలుగులోకి వచ్చింది. స్థానిక పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండలం నెమలి గ్రామానికి చెందిన సాయిబోయి 55 నీ కన్నకొడుకే హానుమండ్లు గురువారం రాత్రి కర్రతో కొట్టి హత్య చేశాడు. కానీ పెంచి పెద్ద చేసి చదువు చెప్పిన తండ్రిని పేకాటకు డబ్బులు ఇవ్వను అన్నందుకే హత్య చేయడం జిల్లాలో కలకలం రేపింది. నెమలి గ్రామానికి చెందిన సాయబోయికి ఒకే కొడుకు హనుమాన్లు కావడంతో ఎంతో ప్రేమతో అల్లారు ముద్దుగా పెంచి పెద్ద చేశారు. కొడుకు ప్రయోజకుడు అవుతాడని భావించిన తల్లిదండ్రులకు కొడుకు హనుమాన్లు స్నేహితులతో కలిసి జులాయిగా తిరుగుతూ పేకాట కు అలవాటుపడ్డాడు. దీపావళి లక్ష్మీ పూజలు కావడంతో  పేకాట ఆడే సంస్కృతి ఉమ్మడి కామారెడ్డి నిజాంబాద్ జిల్లాలో ఉంది. దీంతో అనుమాండ్లు తన తండ్రిని డబ్బులు అడిగాడు. పేకాట ఆడేందుకు తాను డబ్బులు ఇవ్వనని నిరాకరించాడు. దీంతో కోపాన్ని తెచ్చుకున్న హనుమన్లు తన తండ్రిని కర్రతో బాధడంతో తండ్రి సాయిబోయి అక్కడికక్కడే మృతి చెందాడు. అప్పటికే హను మండ్లు తాగి ఉండడంతో కోపంతో తండ్రిని కర్రతో బాధడంతో తలకు తగిలి సాయిబోయి మృతి చెందాడు ఈ సంఘటనకు గ్రామస్తులు తండ్రిని హతమార్చిన కొడుకు తీరును చూసి శాపనార్థాలు పెట్టారు. హనుమాన్లు తండ్రిని చంపి పరారయ్యాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు శుక్రవారం నసురుల్లాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈ సంఘటన కామారెడ్డి జిల్లాలో కలకలం రేపింది.

# రాష్ట్ర ప్రభుత్వం వాగ్దానాలు నెరవేర్చడంలో విఫలం

- ఎంపి

**సూర్య, నిజామాబాద్**



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సంద ర్భంగా ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయ డంలో పూర్తిగా విఫలమైందని ఎంపీ అరవింద్ ఆరోపించారు. మాట తప్పిన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తారని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం బిజెపి జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఆర్ గ్యారంటీలో ప్రజలకు అవసరమైన హామీలను ఏ ఒక్కటి అమలు చేయలేదని, గత ప్రభుత్వ మాదిరిగానే రేవంత్ ప్రభుత్వం కూడా పాలన కొనసాగిస్తుందని విమర్శించారు. కెసిఆర్ పరిపాలన సిఎం రేవంత్ రెడ్డి చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. నిజామాబాదు జిల్లాలో 4వందల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఎంపీ అరవింద్ విమర్శించారు. మోసం చేయడంలో ఘనత వహించిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. అధికారంలోకి రాగానే రైతుల రెండు లక్షల రుణమాఫీ, ధాన్యానికి రు. 500బోనస్ ఇస్తామని చెప్పి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్యాణలక్ష్మి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని మోసం చేశారన్నారని విమర్శించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ ను పేరు లేకుండా చేస్తారని జోస్యం చెప్పారు. విలేకరుల సమావేశంలో అర్బన్ ఎంఎల్ఏ దన్పాల్ సూర్యనారాయణ, జిల్లా అధ్యక్షులు దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం

**సూర్య,భీమ్‌గల్**



భీమ్‌గల్ మండలం మూచ్కూర్ గ్రామంలో శ్రీ శివ సాయి మల్టి స్పెషాలిటీ హాస్పిటల్ ఆద్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. హాస్పి టల్ ప్రారంభించి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకొని 5వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా 20వ వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. దాదాపు 380 మంది రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి బి.పి , షుగర్ మందులు ఇవ్వడం జరిగిందని హాస్పిటల్  డైరెక్టర్ సాయి కుమార్ యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డా. సూర్యనారాయణ  డా. శ్రీరామ్ చిన్న పిల్లల వైద్య నిపుణులు, డా .ప్రదీప్తి శ్రీ వైద్యనిపుణులు, డా అనిల్ కుమార్,క్రిటికల్ కేర్ స్టాప్,మాజీ. ఎంపీటీసీ భూమ గౌడ్, విలేజ్ కమిటీ అధ్యక్షులు గంగాగౌడ్, గంగాధర్, రాజు, కొరడీ లింబాద్రి, తిరుపతి, మురారి, జలందర్, తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ మాజీ చైర్మన్ ను కలిసిన అన్న సాగర్ గ్రామస్తులు

**సూర్య, ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకట రామిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుములు సత్యం ను అదివారం ఎల్లారెడ్డి మండలం లోని అన్నసాగర్ గ్రామానికి చెందిన రైతులు ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ., వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలుపు కొరకు కృషి చేస్తామన్నారు.గ్రామ సమస్యల గూర్చి వివరించారు. దాంతో గ్రామ సమస్యలు ను ఎమ్మెల్యే మదన్మోహన్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి , మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంగారెడ్డి, గ్రామ ఉపాధ్యక్షులు భీమయ్య, ఎల్లారెడ్డి మండల యూత్ అధ్యక్షులు కిరణ్, గ్రామ యూత్ ఉపాధ్యక్షులు మహేష్, మైనార్టీ అధ్యక్షులు హైమద్ పాషా, కాశీరం, లక్ష్మణ్, మల్లయ్య, అశోక్ రెడ్డి, వెంకట్, నాగరాజు, సాయిబాబా, శేఖర్, రాములు, దత్తు, రాజారాం, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా అదృశ్యం

- భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు. ఎస్ఐ దేవునిపల్లి

**సూర్య, కామారెడ్డి**



కామారెడ్డి మండలంలోని చిన్న మల్లారెడ్డి గ్రామానికి చెందిన గ్రామానికి చెందిన ఆదివారం రోజున వండేది సాయిలు తండ్రి రాములు చిన్న మల్లారెడ్డి నివాసి ఇతని భార్య ఉంటే అనిత వయస్సు( 24) సంవత్సరాలు వీరికి ఇద్దరు పిల్లలు ఈమె తేదీ 31 10 2024 నాడు ఇంట్లో నుంచి చికెన్ తీసుకురావడానికి వెళ్ళింది. మళ్లీ తిరిగి రాలేదని భర్త సాయిలు గ్రామమంత వెతికిన ఆచూకీ తెలియకపోవడంతో దీని విషయమై తన భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు దేవునిపల్లి పిఎస్ నందు ఉమెన్ మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు దేవునిపల్లిఎస్సై రాజు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# నాసిరకం పనులకు వత్తాసు పలికిన అధికారులు

**సూర్య, ఎడపల్లి**



ఎడపల్లి మండలం తానాకాలన్ గ్రామం లోని 47/1 కెనాల్ నుండి వచ్చే ఉపకాలవ తానాకాలన్ నుండి కుర్నాపల్లి గ్రామానికి వెళ్లి రోడ్డులో ఆర్ అండ్ బి అధికారులు రోడ్డు బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టారు. అట్టి పనులు నాసిర కంగా ఉండడంతో గ్రామస్తులు ఆర్ఎంబి అధికారులకు ఫిర్యాదు చేశారు. గ్రామస్తుల ఫిర్యాదుతో ఆర్ అండ్ బి డి రామ్మోహన్,డి ఈ రామ్మోహన్,ఏ ఈ రఘువీర్ నిర్మాణ పనుల వద్దకు చేరుకొని పనులను పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించడంతో గ్రామస్తులు అక్కవ య్యారు. నిర్మాణ పనులు నాణ్యత చూడాలని గ్రామస్తులు అన్నారు.ఇదే విషయంపై ఓ పాత్రికేయుడు అధికారులను వివరణ కోరగా వివరణ ఇవ్వడానికి అధికారులు నిరాకరించారు.